పత్రికాప్రకటన కాకినాడ అక్టోబరు 7, 2019.

స్పందన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదు సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ స్పందన ప్రజావాణి హాలులో 523 మంది ఫిర్యాదుదారులు, అర్జీదారులు హాజరై జిల్లా కలక్టరు మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టరు-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, బిసి కార్పొరేషన్ ఇడి ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మికి తమ అర్జీలు, ఫిర్యాదులు, వినతులు అందజేసారు. వాటిలో రెవెన్యూ 402, అర్బన్ హౌసింగ్ 58, పెన్షన్లు 3, ఇతరాలు 11, పి.డి హౌసింగ్ 9, డిఆర్‌డిఎ పెన్షన్లు 30 రాగా సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం వాటిని అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చిన ప్రతి అర్జీ నిర్ణీత సమయంలో తక్షణ పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, వచ్చిన ప్రతి ఫిర్యాదు, అర్జీ పరిష్కారంలో జాప్యముండకూడదని కలక్టరు సూచించారు. స్పందనలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు కావాలని, ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని, గృహ సమస్యలు, కుటుంబతగాదాలు పరిష్కరించాలని, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని అర్జీలు రాగా వాటిని రిజిష్టరు చేసి సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేసారు.

పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంనకు చెందిన కటారివీరవెంకటరమణమూర్తి వికలాంగుడనని 14సం.రాలు ప్రభుత్వంచే నడపబడిన బ్రాందిషాపులో సేల్స్‌మేన్ గా పనిచేసానని, కంప్యూటర్, అకౌంటింగ్‌లో అనుభవం ఉందని, అవుట్ సోర్సింగ్ లో ఉద్యోగం ఇవ్వాలని కలక్టరు కు అర్జీని అందజేయగా వికాస పిడిని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రామచంద్రపురం మండలం ఉప్పుమిల్లి గ్రామానికి చెందిన గాదంశెట్టి వీరాంజలి తన తండ్రి గుండె వ్యాధితో బాధపడుచున్నారని, తన అన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారని అతనికి ఎటువంటి ఇన్సూరెన్స్ పథకంలో ఎటువంటి లబ్ధిచేకూర్చలేదని నిరుపేదలమని ప్రభుత్వఆర్థిక సహాయం అందజేయవల్సినదిగా కలక్టరు అర్జీని అందజేయగా, సంబంధిత కార్పొరేషన్‌లో రుణంనకు దరఖాసు చేయవల్సినదిగా కలక్టరు సూచించారు.

కె.గంగవరం మండలం కె.గంగవరం గ్రామానికి చెందిన జిల్లినారాయణరావు తన నివాసస్థలం ఆరుసెంట్లు భూమి గుడిసే సత్యరాజు ఆక్రమించుకొని చంపుతానని బెదిరిస్తున్నాడని కలక్టరుకు ఫిర్యాదు చేయగా కాకినాడ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌ను విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కాకినాడకు చెందిన టి.శ్రీను, ఎమ్.శివకుమార్, తదితరులు వార్డు, గ్రామ సచివాలయాల్లో పనిచేయుటకు వార్డు వెల్ఫేరు డెవలప్‌మెంట్ సెక్రటరీ పోస్టులకు అర్హత బి.ఎ సోషల్ వర్కు, సోషియాలజీ, ఆంత్రోపాలజీ చదివిన ఆర్ట్స్ అండ్ హ్యుమానిటీస్ అర్హతలుగా ఇవ్వగా బి.కాం, బిఎస్‌సి, బి.టెక్ చదివిన వారు పోస్టులు పొందారని, మిగిలిన జిల్లాలో వారిని తొలగించి అర్హులకు పోస్టులు ఇచ్చారని ఈ జిల్లాలో కూడా అనర్హులను తొలగించాలని కలక్టరు వినతిపత్రం అందజేయగా పరిశీలించి, తగు చర్యలు చేపట్టాలని కాకినాడ మున్సిపల్ కమీషనరుకు అందజేసారు.

గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామం కెహెచ్‌పేటకు చెందిన చైతన్య మహిళా శక్తి సంఘం సభ్యులు 20 సం.లుగా గ్రూపు నిర్వహించి బ్యాంకులో రుణాలు పొంది తిరిగి చెల్లిస్తున్నామని సంబంధిత ఆంధ్రాబ్యాంకు మేనేజరు యానిమేటరు మాచవరపు పద్మ కలిసి 3.65లక్షలు డ్రా చేసారని న్యాయం చేయాలని కోరుతూ కలక్టరుకు ఫిర్యాదు చేయగా డిఆర్‌డిఎ పిడిని విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

తుని మండలం లోవకొత్తూరు బాలుర గురుకుల పాఠశాలలో కుకింగ్ కాంట్రాక్టరు ద్వారా వంటపనులు చేయటానికి గత మార్చి నెలలో విధులలో చేరామని అప్పటి నుండి జీతాలు చెల్లించటం లేదని జెసి-2కు ఫిర్యాదు చేయగా గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటరును పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కిర్లంపూడి మండలం ఎస్.తిమ్మాపురంనకు చెందిన యెన్నుదుర్గ నిరుపేదనని తనకు ఇల్లు లేనందున ఇంటిస్థలం గాని, ఇల్లుగాని మంజూరు చేయాలని జెసి-2కు అర్జీని అందజేయగా కిర్లంపూడి తాహసిల్దార్లు ను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నవోదయ విద్యార్థినిని అభినందించిన కలక్టరుః-

పి.గన్నవరం మండలం ఏనుగుపల్లి గ్రామానికి చెందిన అడబాల మహి నవోదయ పాఠశాలలో 6వ తరగతి చదువుతూ పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, విద్యుత్ ను పొదుపుగా వాడటం, భూగర్భజలవనరులను కాపాడుకోవడం పై అవగాహన కార్యక్రమాల ను వాట్సాప్, ట్విట్టరు, ఫేస్ బుక్ వంటి యాప్ లలో పొందుపర్చినట్లు కలక్టరుకు తెలియజేయగా కలక్టరు మురళీధర్‌రెడ్డి ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆ కాంక్షను వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)